క్లుప్తంగా

మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ప్రభుత్వ ఖాజీ, ముస్లింలు

ఉరవకొండ: పట్టణంలోని కొలిమి లేవుట్ జగనన్న కాలనీ, ఈద్గా లేఅవుట్ కాలనీ, శాంతి నగర్‌లో ముస్లింలు ప్రార్థనలు చేసుకోవడానికి మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించాలని ప్రభుత్వ ఖాజీ పామిడి అజీం బాషా మంగళవారం తహసీల్దార్ శ్రీధర్‌మూర్తికి వినతిపత్రం అందించారు. ఖాజీ మాట్లాడుతూ నమాజు చేసుకోవడానికి కాలనీల్లో మసీదు లేక ముస్లింలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రస్తుత జగనన్న లేవుట్‌లో 10 సెంట్ల స్థలం మసీదు నిర్మాణానికి కేటాయించాలని వారు కోరారు. ఇందుకు తహసీల్దార్ స్పందిస్తూ ఖాళీ స్థలం చూసి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షాకీర్, వన్నూర్‌సాబ్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నివాళి



రాజ్‌గోపాల్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

కంబదూరు: కంబదూరు పంచాయతీ మాజీ సర్పంచ్ రాజ్‌గోపాల్(86) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్ మండల కేంద్రంలోని రాజ్‌గోపాల్ ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట రాష్ట్ర జానపద సృజనాత్మకత అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గోవిందు, జిల్లా కమిటీ సభ్యులు నీలి శంకరప్ప, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్ ఉన్నారు.

ప్రశాంతంగా 'స్క్రాబ్' వేలం



వేలం నిర్వహిస్తున్న సర్పంచ్, ఈఓ

ఉరవకొండ: మేజర్ పంచాయతీ పరిధిలోని ఇనుము, తుక్కు(ఐరన్ స్క్రాబ్) చెత్త సేకరించు రిక్షాలు,, పైపులు, రేకులు, ట్రాక్టర్ ట్రాలీ, సీలింగ్ పైపులు తదితర వస్తువులను పంచాయతీ కార్యాలయంలో మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, ఈఓ గౌస్ సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన వేలంలో దాదాపు 10 టన్నుల ఇనుముకు రూ.3 లక్షల ధర నిర్ణయించారు. వేలంలో అధికారులు ఇనుమును కేజీ రూ.23 నిర్ణయించగా పాటదారుడు అబ్దుల్ రహిమాన్ రూ.23.50 పైసలుకు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేత మృతి



దామోదర్‌రెడ్డి (ఫైల్)

కూడేరు: మండలంలోని గొటుకూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత దామోదర్‌రెడ్డి(55) మంగళవారం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సర్పంచ్ ఆశాలత, ఎంపీపీ నారాయణ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు మదన్‌మోహన్ రెడ్డి, హనుమంతరెడ్డి తదితరులు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఆర్డీటీ కృష్ణారెడ్డి

ఉరవకొండ: దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయంలో జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరిబసవేశ్వర విభిన్న ప్రతిభావంతుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలో దివ్యాంగులు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీటీ కార్యాలయంలో నిర్వహించిన సభలో ఆర్డీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు ఐక్యంగా ఉంటూ హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షుడు నింబగల్లు రాము, ఉపాధ్యక్షుడు అంజినప్ప, జాయింట్ సెక్రెటరీ చంద్రమౌళి నాయక్, సభ్యులు పాల్గొన్నారు.

జన 'దుర్గం'



డప్పుల సంబరం



ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రజాప్రతినిధులు



సభా వేదిక వద్దకు వస్తున్న మంత్రులు, ఎమ్మెల్యే



వైఎస్సార్‌సీపీ జెండాలతో అభిమానుల సందడి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ మంత్రులు, ఎమ్మెల్యేలు చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రకు జనం జేజేలు పలికారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన బస్సుయాత్ర విజయవంతమైంది. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి యువకులు, మహిళలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. యువకులు ద్విచక్రవాహనాలపై వస్తూ జై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. నవరత్నాల పథకాల ద్వారా వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామంటూ ఆయా వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి.

– రాయదుర్గం



గజమాలతో కాపు రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం



సమావేశానికి వస్తున్న మహిళలు



అభివాదం చేస్తున్న కాపు భారతి, మహిళలు





బైక్ ర్యాలీగా వస్తున్న అభిమానులు

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి. చిత్రంలో మంత్రులు గుమ్మనూరు జయరాం, ఉషశ్రీ చరణ్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎంపీ రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు

రాయదుర్గం: గత ప్రభుత్వాలు వెనుకబడిన వర్గాలను ఓటు బ్యాంకుగా చూశాయే తప్పా సామాజిక న్యాయం పొరపాటున కూడా పాటించలేదని, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఆ వర్గాలకు అన్నివిధాలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించారని రాష్ట్ర మంత్రులు గుమ్మనూరు జయరాం, కేవీ ఉషశ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం రాయదుర్గంలో తలపెట్టిన సామాజిక సాధికర బస్సు యాత్ర సందర్భంగా వారు పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు హయాంలో ఆ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నాడన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అలా చేయకుండా సంక్షేమం నుంచి రాజ్యాధికారం వరకూ ఆయా వర్గాలకు అగ్రపీఠం వేశారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అన్నింటా సముచిత స్థానం దక్కేలా కృషి చేస్తూ.. సమాజంలో వారి విలువలు పెరిగేలా కృషి చేశారన్నారు. ఆ గౌరవమే తమను ఇక్కడిదాకా చేర్చిందన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో 11 మంది బీసీలు, ఐదుగురు ఎస్సీలు, ఒక ఎస్టీకి చోటు కల్పించారన్నారు. రాయదుర్గంలో సామాజిక సాధికార యాత్రకు వేల సంఖ్యలో బడుగులు తరలివచ్చారన్నారు. 2024లో జగన్ సునామీలో టీడీపీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు. ప్రజలు ఆ పార్టీని బంగాళా ఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారని, చంద్రబాబు శకం ఇక ముగిసినట్టేనని ఎద్దేవా చేశారు. 175కు 175 నియోజకవర్గాల్లోనూ ఫ్యాన్ ప్రభజనం సృష్టిస్తుందన్నారు. కుప్పం ప్రజలు చంద్రబాబును ఓడించేందుకు కంకణబద్ధులై నిలిచారని, 2019 తర్వాత జరిగిన ఎన్నికల్లో వరుస ఓటములే ఇందుకు కారణమన్నారు.

చంద్రబాబువి విలువల్లేని రాజకీయాలు

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు విలువల్లేని రాజకీయాలకు పాల్పడుతున్నాడని మంత్రులు, ప్రభుత్వ విప్ మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్‌తో టీడీపీ, బీజేపీతో జనసేన కలసి సంసారం చేశాయని, ఏపీలో మాత్రం టీడీపీ–జనసేన పొత్తులంటూ నాటకాలు ఆడితే ప్రజలు వీరిని ఎలా నమ్మాలో అర్థం చేసుకోవాలన్నారు. స్వార్థ రాజకీయాలకు చంద్రబాబు కేరాఫ్‌గా నిలిచాడని ధ్వజమెత్తారు. ఎన్ని ఎత్తులు వేసినా 2024 ఎన్నికల్లో జగన్ ముందు చిత్తవక తప్పదన్నారు. తెలంగాణలో పవన్ పార్టీ జనసేన ఎనిమిది చోట్ల పోటీ చేస్తే డిపాజిట్లు కూడా దక్కలేదన్నారు. ఇలాంటి వారికి జగన్ గురించి మాట్లాడే హక్కులేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచినంత మాత్రన ఏపీకి ఎలాంటి నష్టం లేదన్నారు.

కాలవకు పిచ్చిముదిరింది

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు పిచ్చిముదిరి మాట్లాడుతున్నాడన్నారు. రాష్ట్రంలో సామాజిక విప్లవం ఉద్యమంగా సాగుతుంటే నలుగురు రెడ్ల చేతిలో ప్రభుత్వం ఉందంటూ వ్యంగ్యంగా మాట్లాడడం కాలవ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. సిగ్గులేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఎవరి హయాంలో మేలు జరిగిందో ఓ సారి ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్రంలో బాబు, రాయదుర్గంలో కాలవ దుకాణం త్వరలో మూసుకోవాల్సిందేనన్నారు. కార్యక్రమంలో ఎంపీ రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యా, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ మంజుల, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'జలకళ' వర్తింపజేయండి



జలకళ రాష్ట్ర డైరెక్టర్ వెంకట్‌రెడ్డితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: యోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి రైతుకూ వైఎస్సాఆర్ జలకళ కింద బోరు మంజురు చేయాలని రాష్ట వాటర్‌షెడ్, వైఎస్సార్ జలకళ డైరెక్టర్ వెంకట్‌రెడ్డిని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. మంగళవారం తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో ఆయనను మాజీ ఎమ్మెల్యే కలిశారు. నియోజకవర్గంలో జలకళ కింద పెండింగ్‌లో అనేక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో అధిక శాతం మెట్ట భూములున్నాయని, అర్హత కల్గిన రైతులకు బోరు మంజురు చేయాలన్నారు. అలాగే గతంలో బోర్లు వేసిన రైతులకు మోటార్లు, ఇతర సామగ్రి వెంటనే అందించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రైతు సంక్షేమం సాధ్యమన్నారు.

తప్పుల్లేని ఓటరు జాబితాకు సహకరించండి



మాట్లాడుతున్న ఆర్డీఓ రాణి సుస్మిత

కళ్యాణదుర్గం: తప్పులేని ఓటరు జాబితాకు సహకరించాలని ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత కోరారు. స్థానిక రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫారం 6, 7, 8కి సంబంధించిన మార్పులు, చేర్పులపై నాయకులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఒకే డోర్ నంబర్‌పై అధిక ఓట్లు, డోర్ నంబర్ లేని ఓటర్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని బీఎల్‌ఓలకు ఆదేశించారు. అనంతరం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు, సవరణల్లో వచ్చిన వివిధ ఫారంల క్లెయిమ్‌లపై వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 31,058 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 2263 రిజక్ట్ చేశామన్నారు. ఎన్నికల డీటీ వెంకటేశులు, సీనియర్ సహాయకుడు శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు జయం ఫణి, గోపారం శ్రీనివాసులు, బీజేపీ ముప్పూరి దేవరాజ్, టీడీపీ ఉమామహేశ్వరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయండి

బెళుగుప్ప: ఆలిండియా పోస్టల్ గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి చేపట్టే నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని డాక్ సేవక్స్ యూనియన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి క్రిష్ణయ్య యాదవ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద మండల డాక్ సేవక్స్‌తో కలసి సమ్మె పోస్టర్లను విడుదల చేశారు.

వ్యవసనాలకు దూరంగా ఉండాలి

కళ్యాణదుర్గం: యువత వ్యవసనాలకు దూరంగా ఉండాలని పట్టణ ఎస్‌ఐ యువరాజు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థులు చెడు మార్గాలకు స్వస్తి పలకాలన్నారు. మంచి నడవడికతో చదువును అభ్యసించాలన్నారు. సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ శేషయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శ్రీధర్, అధ్యాపకులు గురుమోహన్, కలియుముల్లా, ఈశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్ల వినియోగంపై అవగాహన

బ్రహ్మసముద్రం: డ్రోన్ల సాయంతో మందులు పిచికారీ చేయడంద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తహసీల్దార్ వాణీశ్రీ, ఎంపీడీఓ దాసానాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని వేపులపర్తి రైతు భరోసా కేంద్రం పరిధిలో ఆధునిక పద్ధతుల ద్వారా (డ్రోన్) పొలాలపై ప్రయోగాలు చేశారు. వ్యవసాయంలో డ్రోన్ లు ఉపయోగకరమని, తద్వారా కూలీల ఖర్చు తగ్గుతుందని, మందులు వృథాకాకుండా అరికట్టవచ్చన్నారు. వైఎస్సాసీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీటీసీ బూషప్ప, సచివాలయం, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా కిట్ల పంపిణీ

కళ్యాణదుర్గం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్లను మంగళవారం సచివాలయ కార్యదర్శులకు పంపిణీ చేశారు. కళ్యాణదుర్గం అర్బన్, రూరల్‌లో ఉన్న 25 సచివాలయలకు క్రీడా కారులకు కావలసిన కిట్లు అందజేశామని నియోజకవర్గ కోఆర్డినేటర్ చల్లా కిరణ్ తెలిపారు. ఎంపీడీఓ సాలమాన్, మండల కోఆర్డినేటర్ రమేష్, స్టేడియం ఇన్‌చార్జ్ మద్దిలేటి, పీఈటీ కుళ్లాయప్ప పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



ఉరవకొండ మండలం రాకెట్లలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



విడపనకల్లు మండలం కొత్తకోటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉరవకొండ: గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి స్వగ్రామం రాకెట్లలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సచివాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఎంపీపీ సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ డి.శివమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే విశ్వ కృషితో రాకెట్ల సచివాలయ పరిధిలో ఎంతో అభివృది జరిగిందన్నారు. కార్యక్రమంలో పెన్నహోబిలం ఆలయ మాజీ చైర్మన్ అశోక్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, పార్టీ రూరల్ కన్వీనర్ సుంకన్న, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, నాయకులు దెయ్యాల నాగరాజు, శ్రీనివాసులు, ముండాసు ఓబుళేసు, వడ్డే ఆంజనేయులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోవి.కొత్తకోటలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సత్యబాబు, ఎంపీటీసీ తిమ్మరాజు, నాయకులు భీంరెడ్డి వీరప్ప, మహేశ్ ,హనుమంతుయాదవ్, సంజప్ప, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

విడపనకల్లు: మండలంలోని బీసీ బాలికల హాస్టల్ విద్యార్థినులకు మంగళవారం వార్డెన్ శాంతమ్మ ఆధ్వర్యంలో ఎంపీపీ కరణం పుష్పావతి దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడమే కాకుండా నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. ఆడపిల్లలు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరాలన్నదే సీఎం లక్ష్యమన్నారు. అనంతరం ఆమె హాస్టల్ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా నాయకుడు బి.సుంకన్న, బీసీ సెల్ మండల నాయకుడు కురుబ గిరిబాబు, ఎంపీటీసీ ఓబులేసు, హేమంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణన పారదర్శకంగా చేపట్టాలి



బెళుగుప్ప: మాట్లాడుతున్న ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న



కంబదూరు: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు గుద్దెళ్ల నాగరాజు



శెట్టూరు: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ

బెళుగుప్ప: కులగణన సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, ఎంపీడీఓ రామచంద్ర సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కుల ణన సర్వేపై పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, హాస్టల్ వార్డెన్లు, అంగన్‌వాడీ వర్కర్స్‌తో అధికారులు, ప్రజాప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 9 నుంచి కులగణన సర్వే చేపట్టి 18 వ తేదీకి పూర్తి చేయాలని సూచించారు. సర్వే నియమ నిబంధనలను మాస్టర్ ట్రైనర్ ఏఎస్‌డబ్ల్యూ రామ్‌మోహన్ వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ మల్లారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మచ్చన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి, ఈఓఆర్‌డీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: కులగణన కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలని రాష్ట జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కులగణనపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి, కోఆప్షన్ మెంబర్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక స్త్రీ శక్తి భవనంలో కుణగణన సర్వేపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ రామ్మోహన్, ఎంపీడీఓ విజయలలిత, ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

శెట్టూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కులగణన సర్వేపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడర మంజునాథ, అసిస్టెంట్ బీసీ సంక్షేమశాఖ అధికారి గంగాధర, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామారావు, ఎంఈఓ శ్రీధర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కులగణనపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ దాసానాయక్, తహసీల్దార్ వాణిశ్రీ, ఈఓఆర్డీ వెంకట్‌నాయుడు, సర్పంచ్ పూజ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కులగణన సర్వేపై మండల లోని సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు బొమ్మన్న, ఎంపీడీఓ సాలమాన్, వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతమ్మ, డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, ఈఓఆర్‌డీ బాలాజీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కుల గణన సర్వేపై ప్రజా ప్రతినిధులు, అధికారులు, కులసంఘాల నేతలు సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, ఎంపీడీఓ ఎంకే బాషా, వైస్ ఎంపీపీ దేవ, సుబ్బమ్మ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కులగణన సర్వేపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

రాయదుర్గంటౌన్/రూరల్/గుమ్మఘట్ట: రాయదుర్గం పురపాలకసంఘంలో కుల గణన సర్వే ప్రారంభానికి ముందు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు, మేధావులు, అధికారులు, వార్డు సెక్రటరీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. అలాగే రాయదుర్గం, గుమ్మఘట్ట ఎంపీడీఓ కార్యాలయాల్లో బుధవారం ఉదయం 10.30 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓలు కొండయ్య, నరసింహమూర్తి తెలిపారు. ప్రజ్రాప్రతినిధులు, అధికారులు, మేధావులు, కులసంఘాల ప్రతినిధులు తదితరులు హాజరు కావాలన్నారు.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు స్థలం చూపండి

బొమ్మనహాళ్: మండలంలోని కొలగానహళ్లిలో వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటు కోసం స్థలం చూపాలని ఆ గ్రామానికి చెందిన అనంతరాజు తదితరులు ఈఓపీ ఆర్‌డీ విజయమ్మను కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్‌డీని కలసి విన్నవించారు. గ్రామంలోని పంచాయతీ స్థలంలో విగ్రహం ఏర్పాటుకు సహకరించాలన్నారు. పరిశీలించి విగ్రహ ఏర్పాటుకు స్థలం ఇస్తామని ఈఓపీఆర్‌డీ విజయమ్మ అన్నారు. అలాగే మండలంలోని నేమకల్లులో వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు విద్యుత్ కాంట్రాక్టర్ వన్నప్ప రూ.20 వేలు విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో లైన్‌మాన్ కృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

వజ్రకరూరు: పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈఓఆర్డీ సదాశివ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రేడ్ 1-6 గ్రామ కార్యదర్శులకు పంచాయతీల పరిపాలన, సంస్కరణ లు, విధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రైనర్ శ్రీధర్‌రావు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.